

రాష్ట్ర బడ్జెట్‌పై ప్రత్యేక కథనాలు లోపలిపేజీల్లో

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


శుక్రవారం FRIDAY 26.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 51 ‖ వెల (Price) రూ.6.50 | షష్ఠి

శుక్రవారం, సూర్యోదయం: 5-53, సూర్యాస్తమయం: 6-51. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి రాత్రి 11-31 వరకు. నక్షత్రం: ఉత్తరాభాద్ర పగలు 2-31 వరకు. వర్జ్యం: రాత్రి 1-45 నుంచి రాత్రి 3-15 వరకు. రాహుకాలం: ఉదయం 10-45 నుంచి పగలు 12-22 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-29 నుంచి ఉదయం 9-21 వరకు, పునర్ దుర్ముహూర్తం పగలు 12-48 నుంచి పగలు 1-40 వరకు. అమృతకాలం: ఉదయం 10-03 నుంచి ఉదయం 11-32 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# కోత.. కొట్టివేత.. ఎగవేత!

## ప్రజా సంక్షేమానికి బడ్జెట్‌లో భారీ కత్తెర.. 4 వేల కోట్లు తగ్గించిన రాష్ట్ర సర్కార్

## కేసీఆర్ కిట్ సహా పలు పాత పథకాలు కట్.. కాంగ్రెస్ గ్యారెంటీలకూ గండి

## కొత్త పాలసీ లేని పద్దు.. ప్రాధాన్య రంగాలు పూచికపుల్లలే!

అంకెలు తప్పిన 'లంకె బిందెల' బడ్జెట్!

- అసెంబ్లీలో 2024-25 బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క
- రైతు సంక్షేమానికి అరకొర! కోతలు తప్పవంటూ సంకేతాలు!
- దళితబంధుకు రాం రాం.. రూపాయైనా ఇవ్వని ప్రభుత్వం
- గొర్రెల పంపిణీకి గుండుసున్నా.. చేపల పంపిణీకి ఐదోవంతే!
- ఆటోకార్మికులకు మొండిచెయ్యి.. ఏదీ నిరుద్యోగ భృతి?
- నేతన్నకు నో భరోసా.. బడ్జెట్‌కు పట్టని బతుకమ్మ చీర
- తులం బంగారం తరుగు.. కల్యాణలక్ష్మికి కటకటే!
- పింఛన్ల పెంపు, మహిళలకు 2500 ప్రస్తావనేది?
- ఉద్యోగాల భర్తీకి నిధులేవి?! ఊసే లేని పీఆర్సీ!
- ఇందిరమ్మ ఇండ్లకు తిప్పి తిప్పి ఇచ్చింది 9 వేల కోట్లే
- లక్షన్నర కోట్ల మూసీ ప్రాజెక్టుకు ఇచ్చింది 1500కోట్లు
- 24 వేల కోట్ల మెట్రో విస్తరణకు కేటాయించింది 5 శాతమే
- బడ్జెట్లో చోటుదక్కని హైదరాబాద్ ఎలివేటెడ్ కారిడార్లు
- నిరుటి కన్నా ఎక్కువ అప్పు.. ఈ ఏడాది 57,112 కోట్లు!
- ఏపీ రుణం మాఫ్.. అంతర్రాష్ట్ర సర్దుబాట్లు 'సున్నా'నేనట!




పదాల గాంభీర్యానికి తక్కువ లేదు. పదే పదే రాహుల్ భజనకూ లోటు లేదు. పరనింద ఆపలేదు. కానీ, పద్దు లెక్కల్లోనే తేడా కొట్టింది! సంక్షేమానికి కోతపెట్టింది! ఎన్నికల ముందరి హామీలు.. భట్టి పద్దులో వట్టి కోతలుగా, గట్టి వాతలుగా మిగిలినయ్. ప్రజాసంక్షేమానికి కేటాయింపులను కత్తిరించిన సర్కార్.. ఏపీ అప్పులను మాత్రం అడగకపోయినా మాఫీ చేయడం ఓ విచిత్రం. ఓ వైపరీత్యం!

› 2

కొత్త పథకం లేదు. కొత్త పాలసీ లేదు. మరోవైపు తెలంగాణకు ఖ్యాతి తెచ్చిన పథకాలకు మంగళం! దళితుల పైసలకు దండి కొట్టారు! రైతుల సంక్షేమానికి గండికొట్టారు! పోనీ తాము గ్యారెంటీ ఇచ్చిన పథకాలకైనా నిధులిచ్చారా.. అంటే అదీ లేదు. కేంద్రం నుంచి రావాల్సిన మిషన్ కాకతీయ, భగీరథ గ్రాంట్ నిధుల క్లెయిమ్‌కు మంగళం పాడారు. అభివృద్ధికి మూలమైన క్యాపిటల్ వ్యయంలో భారీ కోతలు పెట్టారు. ఇరిగేషన్, పరిశ్రమలు, గృహనిర్మాణ, ప్లానింగ్, రోడ్ల అభివృద్ధి నిధులకు కత్తెర. మహిళలకు మొండిచెయ్యి. ఉద్యోగుల 4 విడతల డీఏ, పీఆర్సీ ఊసేలేదు. నిరుద్యోగులకు భృతి లేదు. కొత్త ఉద్యోగాల కల్పనకు పైసా ఇవ్వలేదు. దళితబంధును బంద్ పెట్టి, చేనేతకు 'చెయ్యి'చ్చారు.

ఆత్మహత్యలు చేసుకున్న రైతుల ఆక్రందనలు బడ్జెట్ లేఖకుల చెవిన పడలేదు. భూమ్యాకాశాలు బద్దలయ్యేంత ప్రచారం చేసిన ఇందిరమ్మ ఇండ్లకే అరకొర నిధులు. ఆర్టీసీ విలీనం ఊసులేదు. కౌలురైతు గురించి స్వయంగా భట్టిగారే చెప్పిన కథను కాకెత్తుకెళ్లింది. 31వేల కోట్లు అవసరమైన రుణమాఫీకి ఇచ్చింది 26వేల కోట్లు! రైతుబంధుకు 23వేల కోట్లకుగాను కేటాయించింది మూడోవంతు! వెరసి ఎన్నికల ముందు కూతలెత్తిన హామీలన్నీ బడ్జెట్‌లో కోతలైపోయాయి. భట్టి పద్దు ప్రజలకు వట్టి ముచ్చటగానే మిగిలింది!!

### ప్రసంగమంతా పరనింద

- భట్టి బడ్జెట్ స్పీచ్‌లో గతంపైనే ఎక్కువ ఫోకస్
- సూక్తులతో ప్రసంగం.. తర్వాతంతా ఆత్మస్తుతి
- మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టిన శ్రీధర్‌బాబు › 2

### తగ్గిన మూలధన వ్యయం

- రెవెన్యూ వ్యయంలో ఏడోవంతు మాత్రమే › 3
- నిరుటితో పోల్చితే రూ.10వేల కోట్లు తగ్గుదల
- ఈ నిధులతో అభివృద్ధి, ఆస్తుల కల్పన ఎలా?

### 4+2=0

- మ్యానిఫెస్టో హామీలు ఫోర్‌ట్వంటీ!
- నిధులకు బడ్జెట్‌లో నో గ్యారెంటీ!

### 2.91 లక్షల కోట్ల బడ్జెట్

- మూలధన వ్యయం **33,487 కోట్లు**
- పన్ను ఆదాయం **1,38,181 కోట్లు**
- పన్నేతర ఆదాయం **35,208 కోట్లు**
- ఈ ఏడాది అప్పు ప్రతిపాదన **57,112 కోట్లు**

### పదేండ్ల ప్రగతికి అద్దంపట్టిన ఆర్థిక సర్వే

- తలసరి, జీఎస్డీపీలో రాకెట్ వేగంతో తెలంగాణ
- 2023-24లో రాష్ట్ర తలసరి రూ.3,47,299
- దేశ తలసరి కంటే మన తలసరి 90% ఎక్కువ
- జాతీయ సగటు మించి మన 30 జిల్లాల తలసరి
- వృద్ధిరేటులో కొత్త శిఖరాలకు చేరిన తెలంగాణ
- పదేండ్లలో 9.59 లక్షల కోట్లు పెరిగిన జీఎస్డీపీ › 3
- రికార్డుస్థాయిలో సాగు విస్తీర్ణం, ధాన్యం దిగుబడి
- సామాజిక, ఆర్థిక నివేదిక -2024లో సుస్పష్టం



అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద రాష్ట్ర బడ్జెట్‌పై మాట్లాడుతున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. చిత్రంలో ఎమ్మెల్యేలు వివేకానంద, కొత్త ప్రభాకర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి

# విఫల సర్కారును చీల్చి చెండాడుతం

## బడ్జెట్ అంతా గ్యాస్, ట్రాష్: కేసీఆర్

'ఇది పేదల బడ్జెట్ కాదు. రైతుల బడ్జెట్ కాదు. అంతా గ్యాస్, ట్రాష్ తప్ప ఇందులో ఏమీలేదు. మీ వ్యవసాయ పాలసీ, పారిశ్రామిక పాలసీ, ఐటీ పాలసీ ఏమిటనే దానిపై స్పష్టత ఉన్నదా? ఈ ఏడాది మా లక్ష్యం ఇదీ అని ఎక్కడైనా చెప్పిండ్రా?
-కేసీఆర్

- రాష్ట్ర బడ్జెట్‌లో రైతుభరోసా ప్రస్తావనేది?
- విధానమంటూ లేని కాంగ్రెస్ ప్రభుత్వమిది
- దళిత సమాజం పట్ల వారిది ఫ్యూడల్ పాలసీ
- నిధులివ్వక అట్టడుగు వర్గాల గొంతుకోశారు
- ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని తేటతెల్లం
- బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, జూలై 25 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్‌ను చీల్చి చెండాడుతామని హెచ్చరించారు. గురువారం అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క చేసిన బడ్జెట్ ప్రసంగం అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేసీఆర్ మాట్లాడారు. 'ఇది పేదల బడ్జెట్ కాదు.. రైతుల బడ్జెట్ కాదు. గ్యాస్, ట్రాష్ తప్ప.. వ్యవసాయ పాలసీ ఏమిటి? పారిశ్రామిక పాలసీ ఏమిటి? ఐటీ పాలసీ ఏమిటి? ఇంకా ఇతర అనేక పాలసీలు.. పేద వర్గాలకు సంబంధించిన పాలసీ ఏమిటి? అనే ఏ ఒక్క దానిపైనా స్పష్టత లేదని ఫైర య్యారు. 'ఈ పనిని మేం ఇలా సాధిస్తాం.. మా గోల్స్, టార్గెట్స్ ఇవి అనే పద్ధతి కానీ, పద్దు కానీ లేదు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసాపై అనేక ఆంక్షలు పెడుతున్నట్టు ప్రభుత్వం ప్రత్యక్షంగా చెప్తూనే రైతులను మోసం చేసింది అని కేసీఆర్ పేర్కొన్నారు 'గత ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని, ఆర్థికాభివృద్ధిని కాంక్షించి అనేక పథకాలు ప్రవేశపెట్టింది. యాదవ సోదరుల ఆర్థికాభివృద్ధి కోసం గొర్రెల › 2వ పేజీలో

### దశ, దిశ లేని బడ్జెట్

› 5



- అంతా ఆత్మస్తుతి, పరనింద.. రాష్ట్రానికి ఇది తిరోగమనమే
- మహాలక్ష్మికి మహా నిరాశ.. ఆటో కార్మికులకు మొండి చేయి
- అప్పుల భారం.. భూముల విక్రయం.. రుణమాఫీకి నిధులేవి?
- ఆరు గ్యారెంటీల్లేవ్.. అంకెల గారడే : హరీశ్‌రావు

### కౌలు రైతు ఆత్మహత్య



దిగుబడి రాక.. అప్పులు తీర్చలేక పురుగుల మందుతాగి బలవన్మరణం › 11

### సిరిసిల్ల బంద్ సక్సెస్

- నేతన్నలకు వ్యాపారుల మద్దతు
- మానవహారంతో నిరసన › 11
- కొనసాగుతున్న రిలే దీక్షలు



గురువారం బీఆర్ఎస్ బృందంతో కలిసి మానేరు డ్యాంను పరిశీలిస్తున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు

### రాజకీయం కోసం.. రైతులతో సర్కార్ చెలగాటం

- కుట్రలను , పది లక్షల క్యూసెక్కుల ప్రవాహాన్ని తట్టుకుని నిలబడ్డది కాళేశ్వరం
- కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయాలి.. తక్షణమే రిజర్వాయర్లు నింపాలి: కేటీఆర్ › 10
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందంతో కలిసి ఎల్ఎండీ సందర్శన

# కాళేశ్వరమే కల్పతరువు

## సమైక్యరాష్ట్రంలో సాగునీటిరంగంపై నిర్లక్ష్యం.. కేసీఆర్ సర్కార్ రీడిజైన్‌తో జలభాండాగారం



### 44 ఏండ్లలో ఏటా 1,709 టీఎంసీలు సముద్రం పాలు

- ప్రస్తుతం మేడిగడ్డ వద్ద నుంచి రోజుకు 70 టీఎంసీలకుపైగా సముద్రంలోకి..
- కుట్రల్ని, కట్టుకథల్ని తట్టుకున్న ప్రాజెక్టు
- కాంగ్రెస్ కండ్లు తెరిస్తే తప్పనున్న ముప్పు
- నేడు బీఆర్ఎస్ బృందం మేడిగడ్డ సందర్శన

కరీంనగర్, జూలై 25 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : 'నా ప్రాణం పోయినా సరే రాబోయే ఐదేండ్లలో కోటి ఎకరాలకు సాగునీరు అందించి తీరుతా. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని నిరూపిస్తా. ఆరు నూరైనా ఎన్ని ఆటంకాలు కలిగించినా, అవరోధాలెన్ని సృష్టించినా హరిత తెలంగాణను సాధించే వరకు మా ప్రస్థానం ఆగేది కాదు. మమ్మల్నెవరూ ఆపలేరు. ఆపుదామనుకుంటే అది భ్రమే. నాకు ఎల్లప్పుడు అండగా ఉంటూ దీవిస్తున్న నా ప్రజల సహకారంతో ప్రాజెక్టులు కట్టి తీరుతా. తెలంగాణ రాష్ట్రం మెయిన్ ట్యాగ్ లైన్.. నిధులు, నియామకాలు, నీళ్లు. స్వరాష్ట్రంలో నిధులు, నియామకాలు సాధించాం. ఇక కావాల్సింది నీళ్ల పరిష్కారమే'.. 2016 మార్చి 31న శాసన సభా వేదికగా చేసిన ప్రాజెక్టుల రీ-డిజైనింగ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ చెప్పిన మాటలివి. చెప్పింది చెప్పినట్టు కార్యరూపంలో పెట్టేందుకు కాళేశ్వరం ప్రాజెక్టుకు అంకురార్పణ చేసి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించారు.

#### అందుకే రీడిజైనింగ్

రాష్ట్రంలో గోదావరి పరీవాహకం 69 శాతం, కృష్ణా 68.5 శాతం ఉన్నది. మెజార్టీ పరీవాహక ప్రాంతం తెలంగాణలోనే ఉన్నా నాడు సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఇక్కడి ప్రాజెక్టులకు అన్యాయం జరిగింది. ఈ పరిస్థితుల్లో గోదావరి, › 10వ పేజీలో


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb FRESH CHICKEN Vencobb No.1 Tastiest Chicken | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate ₹ 62 | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| | 104 | 183 |
| | **Retail Live Bird kg** | **Skin Less kg** |
| | 126 | 208 |

Conditions Apply


Issued in the interest of consumers


### రియల్‌కు పన్నుపోటు




- ఇక స్థిరాస్తి క్రయవిక్రయాలు ఆందోళనకరం
- బడ్జెట్‌లో ఇండెక్సేషన్ బెనిఫిట్ దూరం
- పెరిగిన ఎల్‌టీసీజీ పన్ను భారం › 8
- నిర్మాణ రంగానికి దెబ్బేనంటున్న నిపుణులు

### వెయ్యి తగ్గిన బంగారం



- మూడు రోజుల్లో రూ.5,000 పతనం › 8
- హైదరాబాద్‌లో 70 వేల దిగువకు తులం రేటు
- బడ్జెట్‌లో సుంకం తగ్గింపుతో ఇన్వెస్టర్ల రివర్స్‌గేర్

### ఐడీబీఐ ఫర్ సేల్

- ప్రభుత్వరంగ బ్యాంక్ అమ్మకానికి లైన్‌క్లియర్
- త్వరలో రిజర్వ్‌బ్యాంక్ నుంచి గ్రీన్‌సిగ్నల్
- వాటాలు కొనగలిగిన పెట్టుబడిదారులకు › 8
- భద్రతాపరమైన అనుమతులిచ్చిన హోంశాఖ